
ఆంధ్రజ్యోతి

ఉష్ణోగ్రతలు | గరిష్ఠం : 31.0 | కనిష్ఠం : 23.0

ANDHRAJYOTHY

5



కోడింగ్ పరిజ్ఞానంపై పట్టు అవసరం

● కలెక్టర్ ఆదర్శ్ సురభి

గోపాల్‌పేట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ప్రస్తుతం సాంకేతిక వేగంలో విద్యార్థులకు కోడింగ్ పరిజ్ఞానం అవసరమని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో కోడింగ్ పాఠ శాలను అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ కలిసి ప్రారం భించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కోడింగ్ పాఠశాల ద్వారా అందరు మూడు నెలల పా టు జరిగే ప్రోగ్రామింగ్ నేర్చుకొని ప్రోగ్రాం పూర్తి అయిన వెంటనే పట్టు సాధించిన వారికి సర్టిఫికెట్ ఇస్తారని అన్నా రు. అనంతరం పాఠశాలలోని వంట సామగ్రిని భద్రపరిచే గదిని కలెక్టర్ పరిశీలించారు. సామగ్రి సంబంధించి రి జిస్టర్ నమోదు చేయాలని ఆదేశించారు. సూపర్వైజర్లు తి న్నాకే విద్యార్థులకు వడ్డించాలని అన్నారు.

మండల కేంద్రంలో ఉన్న వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులతో మాట్లాడుతూ ధాన్యంని తూర్పు పట్టి తాలు లేకుండా చూడా లన్నారు. కొనుగోలు నిర్వాహ కులపై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులను ఇ బ్బందులకు గురి చేయవద్దని, తేమశాతం వచ్చిన వెంటనే కొనుగోలు జరపాలని అన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆ సుపత్రికి ప్రతీ రోజు ఎంతమంది రోగులు వస్తున్నారని, డా క్టర్ కృష్ణకుమారిని అడిగి తెలుసుకున్నారు. పలు రిజిస్టర్‌ల ను ప్రసూతి వార్డును సందర్శించారు. జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, తహసీల్దార్ తిలక్ కుమార్‌రెడ్డి, ఆయా శాఖలకు చెందిన అధికారులు ఉన్నారు.



తేమ శాతాన్ని పరిశీలిస్తున్న వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

అవినీతిపై అస్త్రంగానే..



● అంచలంచెల అభివృద్ధి లక్ష్యంగా పాలన అందిస్తున్నా

● ఇరిగేషన్, రవాణా, విద్య, వైద్య రంగాల్లో మార్పులు తెస్తా

● ప్రాజెక్టుల అంచనాలు పెంచి, నిర్వాసితులకు పెంచలేమా ?

● ఒక్క సంవత్సరంలోనే 153 కోట్లతో రోడ్ల పనులు చేపట్టాను

● ఉదండాపూర్ నిర్వాసితులకు ప్యాకేజీ పెంచకుంటే తిరగబడతా

● ఆంధ్రజ్యోతి ప్రత్యేక ఇంటర్వ్యూలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

7

“ పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో విచ్చలవిడితనం విపరీతంగా ఉన్నది. అధికారులు, ప్రజా ప్రతినిధులు కుమ్మక్కై, అవినీతికి పాల్పడ్డారు. ఇక అభివృద్ధికి నిధులు లేకపోగా వచ్చిన నిధులు కూడా కాంట్రాక్టర్లు టెండర్లు వేయడానికి ముందుకు రాకపోవ డంతో వెనక్కిపోయాయి.. నేను రాజకీయాల్లోకి రావడానికి కూడా ఒక అక్రమాన్ని చూసి చలించడమే. అలాంటిది ఇప్పుడు నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అవి నీతిని కట్టడి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నా. నా దృష్టికి వచ్చిన ప్రతీ అంశాన్ని మీడియా ముందు పెడుతున్నా.. జడ్చర్ల నియోజకవర్గంలో సంవత్స రాల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకొని పనిచేస్తున్నాను. ”

- అంటున్న జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డితో ఎమ్మెల్యేగా సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక ఇంటర్వ్యూ...

- మహబూబ్‌నగర్ (ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

ఏడాది పాలన సంతృప్తికరం

● 'ఆంధ్రజ్యోతి'తో శాసనసభ్యుల మనోగతం

● అసంతృప్తి వ్యక్తం చేసిన అలంపూర్ ఎమ్మెల్యే

7



రెండు పిల్లర్ల మధ్య ఇరుక్కుపోయిన విద్యార్థిని తల

● పిల్లర్లను పెకిలించి బయటికి తీసిన గ్రామస్థులు

● విద్యార్థిని సురక్షితం

● అచ్చంపేట మండలం పుల్జాల పాఠశాలలో ఘటన

7



పిల్లర్ల మధ్య తల ఇరుక్కుపోయిన విద్యార్థిని

గూడ్స్ రైలులో పొగలు

● రామగుండం నుంచి రాయచూరుకు బొగ్గులోడుతో వెళుతున్న గూడ్స్

● జడ్చర్ల రైల్వేస్టేషన్‌లో ఘటన



జడ్చర్ల రైల్వేస్టేషన్‌లో గూడ్స్‌రైల్‌లోని బొగ్గులోడు ఉన్న బోగీలో పొగలను అదుపుచేసిన ఫైర్‌ఇంజన్

6

జడ్చర్ల మునిసిపాలిటీ మాస్టర్ ప్లాన్‌కు డ్రోన్ సర్వే

● డ్రోన్ సర్వేను ప్రారంభించిన మునిసిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డి



జడ్చర్ల మునిసిపాలిటీ మాస్టర్ ప్లాన్‌కు డ్రోన్ సర్వే చేపట్టిన సర్వే ఆఫ్ ఇండియా బృందం

6



తాడూరులోని జిన్నింగ్ మిల్లు వద్ద మూడురోజులుగా వెయిటింగ్‌లో ఉన్న పత్తి వాహనాలు



ఇంద్రకల్ సమీపంలో ఉన్న జిన్నింగ్ మిల్లులో వాహనాల్లో ఉన్న పత్తిని పరిశీలిస్తున్న సీసీఐ అధికారులు

పత్తిపై పేచీ

● కాయ, తేమ పేరుతో రిజెక్ట్

● పడిగాపులు కాసినా పత్తి కొనడం లేదు

● సీసీఐ అధికారుల తీరుపై రైతుల ఆవేదన

● రైతులు ఎంత బతిమిలాడినా పట్టించుకోని సీసీఐ అధికారులు

● రోజుకు ఒక్కో మిల్లులో ఎనిమిది క్వింటాళ్ల పత్తి మాత్రమే కొనుగోలు

6

క్లిక్.. క్లిక్..



మానవపాడులో కమ్ముకున్న పొగమంచు

జోగుళాంబ గద్వాల జిల్లా మానవపాడును శుక్రవారం పొగ మంచు కమ్మేసింది. తెల్లని దుప్పటిలా పరుచుకొని కనువిందు చేసింది. మంచులో సూర్యుడు బంగారు వర్ణంలో మెరిసి పోయాడు. మంచుతో దారి కనిపించక వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఎనిమిది గంటలు దాటినా మంచు తొలగకపోవడంతో ఉదయం వేళ పనులకు వెళ్లేవారు అవస్థలు పడ్డారు.

- మానవపాడు, ఆంధ్రజ్యోతి

మంచు కురిసే వేళలో..



లైట్లు వేసుకొని వెళ్తున్న వాహనదారు



మంచులో బంగారు వర్ణంలో కనిపిస్తున్న సూర్యుడు

చేనేత అభయహస్తంతో అభివృద్ధి

● ఏడీ గోవిందయ్య ● చేనేత విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు

● ఏడీ గోవిందయ్య ఆధ్వర్యంలో సీనియర్ చేనేత కార్మికులకు సన్మానం

రాజోలి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ ప్రభుత్వం చేపట్టనున్న చేనేత అభయ హస్తం ద్వారా చేనేత కార్మికులకు అనేక సంక్షేమ పథకాలు అందనున్నాయని, జోగుళాంబ గద్వాల జిల్లా చేనేత, జౌళీశాఖ ఏడీ గోవిందయ్య అన్నారు. శుక్రవారం రాజోలిలోని రైతు వేదికలో రాజోలి చేనేత సహకార సంఘం ఇన్‌చార్జి అధ్యక్షుడు డి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో చే నేత విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించి ఆయన కార్మికులతో మాట్లాడారు.



తెలంగాణ రైసింగ్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న అలంపూరు ఎమ్మెల్యే విజయుడు

ముందుగా ఉదయం రాజోలిలో చేనేత సహకార సంఘం నుంచి చేనేత కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు హాజరై తెలంగాణ-1 రేసింగ్ జెండాను ఊపి ర్యాలీ ప్రారంభించారు.

అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా రైతు వేదిక వరకు ర్యాలీ నిర్వహించి, అక్కడ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీ గోవిందయ్య మాట్లాడుతూ... చేనేత కార్మికులు విజయోత్సవ శుభాకాంక్షలు తె లిపారు. పలు సమస్యలను పరిష్కరించి, ఆదుకో వాలని కార్మికులు ఏడీకి వినతి పత్రం అందజే శారు. చేనేత జౌళీశాఖ ఏడీవో ఉపేంద్ర, క్లస్టర్ సీడీఈలు శివకుమార్, శివశంకర్, చేనేత సహకా ర సంఘం ఇన్‌చార్జి అధ్యక్షుడు దోత్రె శ్రీనివాసు లు, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు నిషాక్, నాయకులు వంక మహేష్, హసన్, మాబు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

ఆలయంలో వెండి తొడుగు చోరీ

అలంపూరు, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని లింగనవాయి గ్రామంలో పట్ట పగలే శ్రీ కోట ఆంజనేయ స్వామి ఆలయంలో బుధవారం వెండి తొడుగు చోరీ అయినట్లు స్థానికులు తెలిపారు. వివరాల ప్రకారం.. గ్రామం నుంచి అలంపూరుకు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఉన్న కోట ఆంజనేయ స్వామి ఆలయంలో ఒక కేజి పది తులాలు అందాజ ఒక లక్ష పదివేల రూపాయలు విలువ చేసే వెండి తొడుగును మధ్యాహ్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలోకి ప్రవేశించి వెండి తొడుగును అపహరించారు. ఆలయంలో పనిచేస్తున్న పూజారి జయన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ వెంకటస్వామి పోలీసులు, క్లూస్ టీం బృందంతో గుర్తు తెలియని వ్యక్తి జాడలను గుర్తుంచుటకు ఫింగర్ ప్రింట్‌ను తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.



వెండి తొడుగుతో ఉన్న ఆంజనేయ స్వామి(ఫైల్)

భక్తిశ్రద్ధలతో ఆంజనేయస్వామి ఊరేగింపు



ఆంజనేయస్వామి ఊరేగింపులో పాల్గొన్న స్వాములు

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఆంజనేయస్వామి ఊరేగింపు ఉత్సవాలను శుక్రవారం స్వామి మాలధారణ భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని ట్యాంక్‌బండ్ రోడ్డులోని ఆంజనేయస్వామి ఆలయం నుంచి సంతబజారు మీదుగా ప్రధాన రోడ్డు వెంట హౌసింగ్‌బోర్డు కాలనీ వరకు భజనలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో పట్టణ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తిలకించారు. అనంతరం ఆంజనేయస్వామి ఆలయం వద్ద మాలధారణ స్వాములకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆంజనేయస్వామి గురుస్వాములు బాలస్వామి, నాగరాజు, రాము, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కాల్వను పరిశీలించిన ఈఈ

వెల్దండ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల పరిధిలోని గుండాల సమీపంలో ఇటీవల తెగిపోయిన డీ-82 కాల్వను శుక్రవారం ఇరిగేషన్ ఈఈ శ్రీకాంత్ పరిశీలించారు. తెగిన కాల్వను త్వరితగతిన పునరుద్ధరణ పనులను ఆయన పరిశీలించారు.

పనులు పూర్తిచేసి రైతులకు సాగునీరు అందిస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జేఈ మహేష్ ఉన్నారు.

పల్లకీ సేవలో దేవదేవుని ఊరేగింపు



బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటిరోజు కొనసాగిన పల్లకీ సేవ

మల్దకల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): జోగుళాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా పల్లకీ సేవలు కొనసాగాయి. శుక్రవారం మార్గశిర శుద్ధ పంచమిని పురస్కరించుకుని దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో హాజరై దైవదర్శనం చేసుకుంటున్నారు. ఉదయం పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజాకార్యమాలు జరిగాయి. రాత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీనివాసుడిని పల్లకీలో ఆశీనుడిని చేసి పురవీధులలో దశమికట్ట వరకు ఊరేగింపు నిర్వహించారు.

ఆర్టీసీని లాభాల బాటలో నడిపించాలి

- రీజినల్ మేనేజర్ పి.సంతోష్‌కుమార్



నాగర్‌కర్నూల్ ఆర్టీసీ డిపోలో నూతన ఆర్ఎం పి.సంతోష్‌కుమార్‌ను సన్మానిస్తున్న డిపో ఉద్యోగులు, కార్మికులు

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ ఆర్టీసీ డిపో అక్టోబరు 2024 వరకు రూ.8 కోట్ల లాభాల్లో ఉందని, డిపో ఉద్యోగులు, కార్మికులు సమష్టిగా కృషి చేసి మరింత లాభాల బాటలో నడిపించాలని టీజీఆర్టీసీ మహబూబ్‌నగర్ రీజినల్ మేనేజరు పి.సంతోష్‌కుమార్ అన్నారు. బాధ్యతలు చేపట్టిన తర్వాత శుక్రవారం నాగర్‌కర్నూల్ ఆర్టీసీ డిపోను నూతన ఆర్ఎం సంతోష్‌కుమార్ మొదటి సారిగా సందర్శించి ఉద్యోగులు, కార్మికులతో సమావేశం నిర్వహించి డిపోలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిపో ఉద్యోగులు, కార్మికులు నూతన ఆర్ఎంను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేర్ పేయిడ్ ప్యాసింజర్ల సంఖ్య పెంచాలని ఆదేశించారు. గ్యారేజీ ఉద్యోగులు బస్సులను జాగ్రత్తతో మెయింటెనెన్స్ చేసి ఆన్‌లైన్‌లో ఫెయిల్యూర్ కాకుండా చూడాలని సూచించారు. డిపో మేనేజరు యాదయ్య, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజరు బాలసరస్వతి, ఎంఎఫ్ భాస్కర్, గ్యారేజ్ సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

చారకొండ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) అక్రమంగా అశోక్ లేలాండ్ వాహనంలో దేవరకొండ నుంచి కల్వకుర్తికి అక్రమంగా తరలిస్తున్న 25 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సమాచారం మేరకు శుక్రవారం మండల కేంద్రంలో ఎస్ఐ శంషుద్దీన్ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. పట్టుకున్న రేషన్ బియ్యాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించి వాహనాన్ని స్వాధీనం చేసుకొని డ్రైవర్ రమేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పత్తి కొనుగోలుకు పేచీ

● కాయ, తేమ పేరుతో రిజెక్ట్

- పడిగాపులు కాసినా ఫలితం లేదు..
- సీసీఐ అధికారుల తీరుపై రైతుల ఆవేదన
- రైతులు ఎంత బతిమిలాడినా పట్టించుకోని సీసీఐ అధికారులు
- రోజుకు ఒక్కో మిల్లులో ఎనిమిది క్వింటాళ్ల పత్తి మాత్రమే కొనుగోలు
- ఒక్కో బండికి క్వింటాల్ నుంచి మూడు క్వింటాళ్ల మేర కటింగ్
- మళ్లీ అడిగినా పైకం ముట్టజెప్పాల్సిందే



పది రోజుల క్రితం పత్తి కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులు పెట్టవద్దంటూ జిన్నింగ్ మిల్లును సందర్శించిన మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి



గురువారం రైతులు ఆందోళన చేయడంతో నచ్చజెప్తున్న పోలీసులు

తాడూరు, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): రైతులందరూ తాము పండించిన పత్తి పంటను ఎవరికి వారుగా వాహనాల్లో నింపుకుని కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్తున్నారు. సీసీఐ ప్రారంభ దశలో కొంత మేర రైతులకు సహకరించి కొనుగోలు బాగానే చేపట్టినప్పటికీ పది రోజుల నుంచి సీసీఐ అధికారులు వారి ఇష్టానుసారమైన నిబంధనలను జిన్నింగ్ మిల్లుల వద్ద అమలు చేస్తూ అన్నదాతలను నట్టేటా ముంచుతున్నారు. ప్రధానంగా రైతులు తమ పంటతో మిల్లు వద్దకు వెళ్లినప్పుడు పత్తికి సంబంధించి తేమ శాతానికనుగుణంగా ధర నిర్ణయించి రైతుల నుంచి కొనుగోళ్లు చేపట్టాల్సి ఉంటుంది. ప్రస్తుత పరిస్థితుల్లో అదేమి లేకుండా సీసీఐ అధికారులు పత్తిని చూడగానే మాకొద్దంటూ రిజెక్ట్ చేస్తుండటంతో అన్నదాతలు విస్మయానికి లోనవుతున్నారు. మరీ ముఖ్యంగా ఈ మిల్లు వద్ద రిజెక్ట్ అయిన వాహనం మరే మిల్లు వద్దకు వెళ్లినా కొనుగోళ్లు జరగకుండా ముందుగానే ఆ వాహనానికి సంబంధించిన ఫోటోలు, వాహనం నెంబరును వారి వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేసుకుంటూ అన్నదాతలను మానసిక క్షోభ పెడుతున్నారు. ఒక్కొక్కరు తాము పండించిన పంటతో జిన్నింగ్ మిల్లుల వద్దకు వెళ్లి దించుకోకపోవడంతో నాలుగైదు రోజులుగా మిల్లుల వద్దనే పడిగాపులు కాస్తున్న దుస్థితి నెలకొంటున్నది.

సీసీఐ అధికారులు ఒక్కో మిల్లు వద్ద రోజుకు 800క్వింటాళ్ల దించుకునేలా నిబంధనలు పెట్టుకున్నప్పటికీ వీరి అత్యుత్సాహంతో రైతుల పత్తిని తిరస్కరిస్తూ రోజుకు ఒక్కో మిల్లు వద్ద 3 నుంచి 600 క్వింటాళ్లలోపే దించుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇది కాక పత్తిలో తేమ, కాయ, రంగు మారిందంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఒక్కో వాహనానికి క్వింటాల్ నుంచి 3 క్వింటాళ్ల మేర కోతలు పెట్టడంతో పాటు తేమ శాతాన్ని చూసి ఓకే చేసే వారు రైతుల వద్ద నుంచి బహిరంగంగానే డబ్బులు డిమాండ్ చేస్తున్న పరిస్థితులు నెలకొంటున్నాయంటూ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కిరాయి వాహనాలు తేవడంతో రోజుల తరబడి ఉండటం మూలంగా వెయిటింగ్ చార్జీలు అధిక భారమవుతున్నాయంటూ ఆందోళన చెందుతున్నారు.

పత్తి సాగులో పెట్టిన పెట్టుబడులు సైతం రాని దుస్థితి నెలకొన్న క్రమంలో పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద సీసీఐ అధికారులు విధిస్తున్న నిబంధనలతో పత్తి రైతులు ఆవేదన చెందుతున్నారు. గతంలోనే సీసీఐ అధికారుల తీరుపై మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. పత్తి కొనుగోళ్లలో అన్నదాతలను తీవ్ర ఇబ్బందులను గురి చేస్తున్నారని సీసీఐ కేంద్రాన్ని పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. సీసీఐ అధికారులను కాళ్లవేళ్లా పడి పత్తి కొనాలని బతిమిలాడినా పట్టించుకునే పరిస్థితులు లేవు. ఇప్పటికైనా స్థానిక ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పత్తి మిల్లుల వద్ద సీసీఐ అధికారుల తీరు మార్చుకుని సజావుగా పత్తి కొనుగోళ్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

● మా బండి తిప్పి పంపిన కారణం చెప్పండి



గత నాలుగు రోజులుగా నా పత్తి బండి సీసీఐ అధికారులు ఎందుకు రిజెక్ట్ చేస్తున్నారో వివరణ ఇవ్వడం లేదు. పత్తిలో కాయ, తేమ శాతం ఏమిలేదు. అయినా నా పత్తిని దించుకోవడం లేదు. గత నాలుగు రోజులుగా నా పత్తి జిన్నింగ్ మిల్లు ముందే ఉంది. ఇప్పటికైనా సీసీఐ అధికారులు స్పందించి నా పత్తిని దించుకోవాలి. లేకుంటే ఉన్నతాధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తా.

నిరంజన్, ఇంద్రకల్ గ్రామం, తాడూరు

● వారంరోజుల నుంచి తిరుగుతున్నాం

పత్తి అమ్మేందు కోసం జిన్నింగ్ మిల్లు వద్దకు గత వారం రోజులుగా తిరిగి ఎంతకు తగ్గకపోవడంతో ఈ రోజు పత్తి నింపుకుని వచ్చాను. ఇప్పటికే గత నాలుగు రోజులుగా వాహనాలు పత్తి ఖాళీ కాకపోవడం మూలంగా నిలిచిపోయి ఉన్నాయి. సీసీఐ అధికారులు పత్తిని త్వరగా కొనుగోలు చేయాలి.

- ముత్యాలమ్మ, తూడుకుర్తి గ్రామం, నాగర్‌కర్నూల్ మండలం

జడ్చర్ల మునిసిపాలిటీ మాస్టర్ ప్లాన్‌కు డ్రోన్ సర్వే

● డ్రోన్ సర్వేను ప్రారంభించిన మునిసిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డి



జడ్చర్ల మునిసిపాలిటీ మాస్టర్ ప్లాన్‌కు డ్రోన్ సర్వే చేపట్టిన సర్వే ఆఫ్ ఇండియా బృందం

జడ్చర్ల, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): జడ్చర్ల మునిసిపాలిటీ మాస్టర్ ప్లాన్ తయారీ కోసం డ్రోన్ సర్వేను శుక్రవారం జడ్చర్ల మినీస్టేడియంలో ప్రారంభించారు. జడ్చర్ల మునిసిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్‌లు ఈ డ్రోన్ సర్వేను ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో డ్రోన్ సర్వేను ప్రారంభించారు. మునిసిపాలిటీలో సమస్యలు లేకుండా మాస్టర్ ప్లాన్ తయారు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకంలో భాగంగా జీపీఎస్ ఆధారిత ప్రణాళికను తయారు చేయనున్నారు. రాష్ట్రంలో 20 మునిసిపాలిటీలు ఎంపిక కాగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జడ్చర్ల, గద్వాలలు ఉన్నాయని అధికారులు తెలిపారు. జడ్చర్ల మునిసి పాలిటీ బయాలజికల్‌గా 35 స్క్వేర్ కిలోమీటర్ల విస్తీర్ణం కలిగిఉంది. డ్రోన్ సర్వే చేపట్టడానికి 33 చెక్‌పాయింట్లు, 13 గ్రౌండ్ కంట్రోల్ పాయింట్లను ఎంపిక చేశారు. డ్రోన్ సర్వేతో మునిసిపాలిటీ పరిధి లో కచ్చితమైన మ్యాపింగ్‌తో భవనాలు, రహదారులు, నీటి వనరు లు, పార్కులు తదితర మౌలిక వసతుల స్థితిని గుర్తించనున్నారు. ఒక గంటకు 1.5 కిలోమీటర్ల విస్తీర్ణంలో డ్రోన్ ఫ్లై చేసి, సుమారు వెయ్యి ఇమేజ్‌లను క్యాప్చర్ చేస్తుంది. జడ్చర్ల మునిసిపాలిటీలో డ్రో న్ సర్వే దాదాపు 10 రోజుల పాటు చేపట్టనున్నారు. డ్రోన్ సర్వేతో బేస్ మ్యాప్ ఆఫ్ జడ్చర్ల మునిసిపాలిటీని తయారు చేసి ఇవ్వను న్నారు. దీంతో మునిసిపాలిటీ పరిధిలోని భవనాలు, పార్కులు, ఖా ళీ స్థలాలు, చెరువులు, కుంటలు తదితర పూర్తి ఇమేజ్‌లతో కూడిన బేస్ మ్యాప్‌ను సర్వే ఆఫ్ ఇండియా నుంచి డీటీసీపీకి అటు నుంచి జడ్చర్ల మునిసిపాలిటీలోని టౌన్‌ప్లానింగ్‌కు అందచేయనున్నారు. ఈ డ్రోన్ సర్వే కార్యక్రమంలో సర్వే ఆఫ్ ఇండియా సర్వేయర్ గోపాల్‌రావు, కౌన్సిలర్‌లు ప్రశాంత్‌రెడ్డి, నందకిశోర్‌గౌడ్, శశికిరణ్, కుమ్మరిరాజు, చైతన్యగౌడ్, లత, ఉమాశంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గూడ్స్ రైలులో పొగలు

- రామగుండం నుంచి రాయచూరుకు బొగ్గులోడుతో వెళుతున్న గూడ్స్

జడ్చర్ల, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : రామగుండం నుంచి రాయచూరుకు బొగ్గులోడుతో వెళుతున్న గూడ్స్ రైలులోని ఓ బోగిలో పొగలు వచ్చాయి. దీన్ని గూడ్స్ రైలు లోకోపైలెట్ గమనించి శుక్రవారం సాయంత్రం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల రైల్వేస్టేషన్‌లో రైలును నిలిపివేశాడు. వెంటనే ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించడంతో జడ్చర్ల రైల్వేస్టేషన్‌కు ఫైర్‌ఇంజన్ చేరుకోగా జడ్చర్ల ఫైర్‌స్టేషన్ లీడింగ్ ఫైర్‌మన్ లక్ష్మీకాంత్‌రెడ్డి, ఆపరేటర్ వెంకటయ్య, ఫైర్‌మన్ ప్రేమ్‌కుమార్‌రెడ్డిలు పొగలను అదుపులోకి తీసుకువచ్చారు.

గూడ్స్‌రైలులోని ఒక బోగీలో హైదరాబాద్‌లోనే పొగలు వస్తుండటాన్ని గమనించిన గూడ్స్ లోకో పైలట్, శంషాబాద్ రైల్వేస్టేషన్‌లో నిలిపివేశాడు. కాగా శంషాబాద్ రైల్వేస్టేషన్‌లో ఫైర్‌ఇంజన్‌తో పొగలను అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం అక్కడి నుంచి రాయచూరుకు బయలుదేరిన గూడ్స్‌లో జడ్చర్ల సమీపంలో మళ్లీ పొగలు వస్తుండడంతో జడ్చర్ల రైల్వేస్టేషన్‌లో నిలిపివేయడం, జడ్చర్ల ఫైర్‌ఇంజన్ వచ్చి రెండు ట్యాంకల నీటితో పొగలను అదుపులోకి తీసుకురావడంతో ఊపిరి పీల్చుకున్నారు. జడ్చర్ల రైల్వేస్టేషన్‌లోనే దాదాపు గంట పాటు వేచి చూసిన అనంతరం గూడ్స్‌రైలు రాయచూరుకు బయలుదేరింది.

పంచాయతీ ఎన్నికలకు కసరత్తు

● ఇప్పటికే జిల్లాకు చేరిన 50 శాతం సామగ్రి

● 441 గ్రామ పంచాయతీలు.. 52,7303 మంది ఓటర్లు..

● 3,836 పోలింగ్ కేంద్రాలు

మహబూబ్‌నగర్ న్యూటౌన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ అనంతరం రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కసరత్తు ప్రారంభించడంతో, ఆ మేరకు మహబూబ్‌నగర్ జిల్లాలో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆగస్టు 20న ఎలక్టోరల్ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. జిల్లాలో 441 గ్రామ పంచాయతీలు, 3,836 వార్డులు ఉన్నాయి. 52,7303 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 26,255 మంది, మహిళలు 26,4736 మంది ఉన్నారు. ఇతర ఓటర్లు ఎనిమిది మంది ఉన్నారు. పోలింగ్ కేంద్రాలు 3,836 ఉన్నాయి. 250 మంది కంటే అధిక ఓటర్లు ఉంటే కొత్త పోలింగ్ కేంద్రాలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఓటరు జాబితా కూడా సవరించేందుకు అవకాశం కల్పించడంతో ఓటర్ల సంఖ్య కూడా పెరిగే అవకాశాలు ఉన్నాయి.

చేరిన ఎన్నికల సామగ్రి

జిల్లాకు ఇప్పటి వరకు 50 శాతం ఎన్నికల సామగ్రి జిల్లా పంచాయతీ కార్యాలయానికి చేరుకుంది. వాటిలో ఎన్నికల ప్రిసైడింగ్, రిటర్నింగ్ అధికారుల ఫారాలతో పాటు సర్పంచు, వార్డు సభ్యుల 25 రకాల ఫారాలు వచ్చాయి. మరో 50 శాతం మెటీరియల్ జిల్లాకు రావాల్సి ఉంది. బ్యాలెట్ పేపర్ కొటేషన్ నోటిఫికేషన్ విడుదల చేయాల్సిందిగా జిల్లా యంత్రాంగం రాష్ట్ర పంచాయతీ కమిషన్‌కు, ఎన్నికల కమిషన్‌కు నివేదికలు పంపించారు. కమిషన్ నిర్ణయం తీసుకుంటేనే బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్‌కు టెండర్ ప్రక్రియను చేపడతారు. ఆ ప్రక్రియ పూర్తయ్యాక వాటిని మండలాలు, గ్రామాల వారీగా పంపిణీ చేస్తారు. ఈనెల 25 న ఫైనల్ ఓటరు జాబితాను విడుదల చేయడానికి అధికార యంత్రాంగం సన్నద్ధం చేస్తోంది. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి, అక్కడ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా పోలీస్, రెవెన్యూ శాఖలతో కలిసి పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోనున్నారు.

పీవో, ఆర్‌వోలకు శిక్షణ

ఎన్నికల నిర్వహణపై ప్రిసైడింగ్, రిటర్నింగ్ అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణలో ఎన్నికల నియమావళితో పాటు ఓటింగ్ సమయంలో వచ్చే సమస్యల పరిష్కారంపై అవగాహన కల్పించనున్నారు.

రిజర్వేషన్లపై ఉత్కంఠ

గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. గత ప్రభుత్వం రిజర్వేషన్లు రెండు పర్యాయాలు కొనసాగుతాయని ప్రకటించి, ఎన్నికలు నిర్వహించింది. గతంలో సర్పంచులుగా గెలిచిన, ఓడిన అభ్యర్థులు తిరిగి తమ రిజర్వేషన్ కోటాలో పోటీ చేయనున్నట్లు తమ అనుచరులతో చర్చిస్తున్నారు. అయితే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టింది. ఈ నేపథ్యంలో రిజర్వేషన్లు మారుతాయని, తమకు అవకాశం వస్తుందని మరికొందరు ఆశాభావంతో ఉన్నారు.

జనవరి లేదా ఫిబ్రవరిలో ఎన్నికలు జరిగే అవకాశం



గ్రామ పంచాయతీ ఎన్నిలు వచ్చే ఏడాది జనవరి లేదా ఫిబ్రవరి నెలలో జరిగే అవకాశాలు ఉన్నాయి. ఎన్నికల కమిషన్ బ్యాలెట్ నమూనా పేపర్‌కు టెండర్ పక్రియపై ఇంకా ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేదు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు శిక్షణ ఇవ్వాల్సి ఉంది. కులగణన ఆధరంగానే ప్రభుత్వం రిజర్వేషన్లు ప్రకటించే అవకాశం ఉంది.

- పార్థసారథి, డీపీవో

పోగొట్టుకున్న బ్యాగును అప్పగించిన పోలీసులు

నారాయణపేట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): నారాయణపేటలో మందులు కొనేందుకు వచ్చిన ఓ వ్యక్తి తన బ్యాగును మర్చిపోగా పోలీసులు గుర్తించి అతనికి అప్పగించిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. ధన్వాడకు చెందిన ఆర్ఎంపీ శుక్రవారం నారాయణపేటకు వచ్చి పెద్ద బ్రిడ్జి వద్ద ఓ మెడికల్ దుకాణంలో మందులు కొనుగోలు చేశాడు. అక్కడ్నుంచి వెళ్లిపోయిన అతను తన బ్యాగును దుకాణంలోనే మర్చిపోయాడు. బ్యాగులో రూ.10 వేల నగదు ఉండడంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు సీసీ కెమెరాల సహాయంతో బ్యాగును గుర్తించి, ఆర్ఎంపీకి అప్పగించారు. బ్యాగును అందజేసిన ఎస్ఐ, పోలీసు సిబ్బందికి ఆర్ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు.

రూ.2.20 కోట్లతో మునిసిపల్ పార్క్

● అన్ని హంగులతో నారాయణపేటలో ఏర్పాటు

● నేడు ప్రారంభించనున్న ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి



పార్కులో ఏర్పాటు చేసిన ఆలోచిస్తున్నట్లున్న విగ్రహం

నారాయణపేట, ఫిబ్రవరి 6: నారాయణపేట మునిసిపాలిటీలో రూ.2.20 కోట్లతో ఏర్పాటు చేసిన పార్క్ ప్రారంభానికి సిద్ధమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన పూర్తి చేసుకుంటున్న సందర్భంగా నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి శనివారం దానిని ప్రారంభించనున్నారు. టీయూఎఫ్ఐడీసీ పథకం కింద రూ.1.20 కోట్లు, మునిసిపల్ నిధులు రూ.కోటితో ప్రభుత్వ స్థలంలో, ఆహ్లాదకరమైన వాతావరణంలో దీనిని ఏర్పాటు చేశారు. పార్కులో ఏర్పాటు చేసిన భారీ ఫౌంటేన్, పాత్ వే, ఓపెన్ జిమ్ ప్రత్యేక ఆకర్షణగా మారాయి. హైటెక్ హంగులతో వివిధ ఆకృతులతో తీర్చిదిద్దారు. ఇప్పటికే నారాయణపేటలో సైన్స్ పార్క్, చిల్డ్రన్స్ పార్క్, వయో వృద్ధుల పార్క్‌లను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఈ పార్కుల వల్ల పట్టణ ప్రజలు, చిన్నారులు, సందర్శకులు సేదతీరనున్నారు.

నేడు ఎమ్మెల్యే ప్రారంభిస్తారు

నారాయణపేట మునిసిపాలిటీలో రూ.2.20 కోట్లతో నిర్మించిన మునిసిపల్ పార్కును అన్ని హంగులతో సుందరంగా తీర్చిదిద్దాము. పార్కును ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి శనివారం ప్రారంభించనున్నారు. రూ.27.66 కోట్లతో అమృత్ పథకం ద్వారా వార్డుల్లో పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అందు కోసం అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది.

- గందె అనసూయ, పుర చైర్‌పర్సన్, నారాయణపేట



పార్కు మధ్యలో ఏర్పాటు చేసిన గ్లోబు ఆకారం



పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్



చిన్నపిల్లల పార్కు



పార్కులో నాటిన వివిధ రకాల మొక్కలు

నారాయణపేటకు మంచి రోజులు

● అమృత్ 2.0 పథకం కింద రూ.27.66 కోట్ల నిధులు మంజూరు

● మూడు చోట్ల ట్యాంకులు, అవసరమైన చోట పైపులైన్ల నిర్మాణం

● తీరనున్న తాగునీటి కష్టాలు



నారాయణపేట పట్టణం

నారాయణపేట, ఫిబ్రవరి 6: నారాయణపేట మున్సిపాలిటీకి మంచి రోజులు రానున్నాయి. రోజు విడిచి రోజు తాగునీరు అందుతున్న పట్టణ వాసుల కష్టాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి చేపడుతున్న అమృత్ 2.0 పథకం వల్ల తీరనున్నాయి. ఈ పథకం కింద రూ.27.66 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఆ నిధులతో వాటర్ ట్యాంకులు నిర్మించడంతో పాటు తాగునీటి పైపులైన్లను ఏర్పాటు చేయనున్నారు. మునిసిపాలిటీలోని 24 వార్డులలో 58 వేల జనాభా ఉంది. రోజు విడిచి రోజు మిషన్ భగీరథ పథకం కింద 7.20(ఎంఎల్‌డీ) మిలియన్ లీటర్ల నీటిని సరఫరా చేస్తున్నారు. దాంతో తాగునీటి కష్టాలు తప్పడం లేదు. మరికొన్ని వార్డులతో పాటు కొత్త కాలనీలకు నీరందడం లేదు.

మూడు ట్యాంకుల నిర్మాణం

అమృత్ 2.0 పథకం కింద మూడు తాగునీటి ట్యాంకులను నిర్మించనున్నారు. టీవీ టవర్ దగ్గర వెయ్యి కిలో లీటర్లు, ఎర్రగుట్ట దగ్గర 500, వాల్మీకి దేవాలయం వద్ద వెయ్యి కిలో లీటర్ల సామర్థ్యం గల ట్యాంకులను నిర్మించనున్నారు. పట్టణం విస్తరించడంతో కొత్త కాలనీలతో పాటు కొన్ని పాత వార్డులలో మిషన్ భగీరథ పైపులైన్లు లేని చోట ఏర్పాటు చేసి, రోజూ నీటిని అందించనున్నారు.

నేడు ఎంపీ, ఎమ్మెల్యేల రాక

అమృత్ 2.0 పథకం కింద తాగునీటి ట్యాంకుల నిర్మాణం, పైపులైన్ల శంకుస్థాపన కోసం ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి శనివారం నారాయణపేటకు రానున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేశారు.



కుమ్మరివాడలో ఉన్న తాగునీటి ట్యాంకు

ఏడాది పాలన సంతృప్తికరం

రాష్ట్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో సాగిన ఏడాది పాలన సంతృప్తి కరంగా ఉన్నదని ఆ పార్టీ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలు అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్‌కు చెందిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మినహా అందరూ సానుకూలంగా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ పాలనా పగ్గాలు చేపట్టి నేటికి ఏడాది గడిచిన సందర్భంగా ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలను 'ఆంధ్రజ్యోతి' పలుకరించింది. ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి, భవిష్యత్తులో చేపట్టనున్న పనులు, లక్ష్యాలను తెలుసుకున్నది.

- మహబూబ్‌నగర్ (ఆంధ్రజ్యోతి ప్రతినిధి), నారాయణపేట, గద్వాల న్యూటౌన్, నాగర్‌కర్నూల్, మక్తల్, భూత్పూర్, అలంపూర్ చౌరస్తా (ఆంధ్రజ్యోతి)

రాష్ట్రాన్ని చక్కదిద్దుతున్నాం



బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని ఆర్థికంగా కుదేలు చేశారు. వాటన్నింటిని అధిగమించి రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతోంది. రానున్న నాలుగేళ్లలో సబ్బండ వర్గాల స్థితిగతులను మార్చేందుకు ప్రభుత్వం సర్వశక్తులొడ్డుతోంది. అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసి, రైతాంగ ప్రయోజనాలను నెరవేరుస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఎలా మోసపోయారో గ్రామ సభల ద్వారా ప్రజలకు వివరిస్తాం

- జూపల్లి కృష్ణారావు, ఎక్సైజ్ శాఖ మంత్రి

విద్య, వైద్య రంగాలపై ఫోకస్



విద్య, వైద్య రంగాలపై ఎక్కువగా దృష్టి సారించాం. ఇంజనీరింగ్, లా కాలేజీలను మంజూరు చేసుకున్నాం. స్కిల్ డెవలప్‌సెంటర్, నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేసుకుంటున్నాం. ఎంవీఎస్ డిగ్రీ కాలేజీకి కొత్తగా రూ. 30 కోట్లతో భవనం, రూ. 64 కోట్లతో ఐటీఐని ఏటీసీగా మార్చుతున్నాం. రుణమాఫీ ద్వారా నియోజకవర్గంలో తొమ్మిది వేల మంది రైతులు లబ్ధి పొందారు. రహ దారుల నిర్మాణానికి రూ. 15 కోట్లు మంజూరయ్యాయి.

- యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, శాసనసభ్యుడు, మహబూబ్‌నగర్

అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక



నియోజకవర్గ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికను రూపొందించాం. వనపర్తి జిల్లా కేంద్రంలో రోడ్ల కోసం రూ.35 కోట్లు మంజూరు చేసి టెండర్లు పూర్తి చేశాం. పెబ్బేరును నూతన రెవెన్యూ డివి జన్ చేసి.. జిల్లా కేంద్రంలో ఒక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, పెబ్బేరులో 30 పడకల ఆస్పత్రిని నిర్మించ బోతున్నాం. జేఎన్‌టీయూ శాశ్వత భవనం కోసం రూ.100 కోట్లతో ప్రతిపాదనలు ఉన్నాయి. మరో సీఐ సర్కిల్‌ను తీసుకువస్తున్నాం. వీరాయిపల్లి వేరుశనగ పరిశోధన కేంద్రం కోసం ఎంపీ ద్వారా కేంద్రానికి ప్రతిపాదనలు పెట్టాం.

- తూడి మేఘారెడ్డి, శాసనసభ్యుడు, వనపర్తి

1.05 లక్షల ఎకరాలకు సాగునీరు



నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం. నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని రూ. 1,450 కోట్లతో చేపట్టి 1.05 లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్నాం. ఈ ప్రాంత యువతకు వైద్య విద్య అందుబాటులోకి రావడం డాక్టర్‌గా నాకు ఎంతో సంతృప్తి నిచ్చింది. నారాయణపేటలో మెటర్నటీ, చిల్డ్రన్స్ ఆసుపత్రి భవనాన్ని నిర్మించనున్నాం.

- చిట్టెం పర్ణికారెడ్డి, శాసనసభ్యురాలు, నారాయణపేట

నియోజకవర్గం సుభిక్షం



కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో గద్వాల నియోజకవర్గం సుభిక్షంగా ఉంది. జిల్లాలో మెడికల్, పారా మెడికల్, నర్సింగ్ కళాశాలలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయనున్నాం. జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తున్నాను. ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందుతాయి.

- బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, శాసనసభ్యుడు, గద్వాల

అభివృద్ధిలో అద్భుతాలు చూస్తారు



ముమ్ముందు రాష్ట్ర అభివృద్ధిలో అద్భుతాలను చూస్తారు. పదేళ్ల పాటు అధికారంలో ఉండి రాష్ట్ర అభివృద్ధిని విస్మరించిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడవక ముందే ఏదో జరిగి పోయిందనే అభూత కల్పనను సృష్టించేందుకు యత్నించడం సమంజసం కాదు. అన్ని వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో కృషి చేస్తోంది.

- కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, శాసనసభ్యుడు, నాగర్‌కర్నూల్

హామీలన్నింటినీ అమలు చేస్తున్నాం



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తోంది. మక్తల్ మండలం సంగంబండ నిర్వాసితులకు రూ.18 కోట్ల నిధులు విడుదల చేశాం. లోలెవల్ కెనాల్‌లో అడ్డుగా ఉన్న బండరాయిని తొలగించాం. మక్తల్‌కు 150 పడకల ఆసుపత్రి, మున్సిఫ్ కోర్టు, డిగ్రీ కళాశాల మంజూరయ్యాయి. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని విమర్శలు చేసినా, ఎన్ని కుట్రలు పన్నినా నియోజకవర్గంలో అభివృద్ధిని ఆపేది లేదు.

- డాక్టర్ వాకిటి శ్రీహరి, శాసనసభ్యుడు, మక్తల్

రేవంత్‌రెడ్డి సీఎం కావడం అదృష్టం



రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం. ఆయన సారథ్యంలో వెనకబడిన నాగర్‌కర్నూల్ జిల్లా సమగ్రాభివృద్ధి సాధిస్తుందనే నమ్మకం ఉంది. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దగా పడిన తెలంగాణను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తున్నారు. కేసీఆర్ కుటుంబం కమీషన్లకు ప్రాధాన్యం ఇస్తే, ప్రజా సంక్షేమమే పరమావధిగా సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం పని చేస్తోంది.

- చిక్కుడు వంశీకృష్ణ, శాసనసభ్యుడు, అచ్చంపేట

నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి



నియోజవర్గ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నాను. దేవరకద్రలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాల, కొత్తకోటలో బాలికల పాఠశాల, డిగ్రీ కళాశాలలు ప్రారంభం అయ్యాయి. సివిల్ కోర్టు కూడా రాబోతున్నది. కురుమూర్తికి ఘాట్ రోడ్డు నిర్మాణం కోసం రూ.11 కోట్లు మంజూరు చేయించాం. కొత్తకోటలో 50 పడకలు, దేవరకద్రలో 100 పడకల ఆసుపత్రులను నిర్మించబోతున్నాం. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుపై సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు.

- మధుసూదన్‌రెడ్డి, శాసనసభ్యుడు, దేవరకద్ర

అసంతృప్తి అభూత కల్పన



బీఆర్ఎస్ ప్రభుత్వ అప్రజాస్వామిక పాలనకు ప్రజలు చరమగీతం పాడారు. ప్రజాస్వామ్య బద్ధమైన ఉద్యమాల గొంతులను కేసీఆర్ ప్రభుత్వం అణగదొక్కింది. ప్రస్తుత ప్రజా పాలనలో శాంతియుతంగా ఎలాంటి ఆందోళనలనైనా నిర్వహించుకునే అవకాశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించింది. దీన్ని జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తి నెలకొందంటూ అసత్య ప్రచారం చేస్తున్నారు. వాళ్ల గ్రామాల్లోకి వస్తే అసలు విషయం తెలుస్తుంది.

- కశిరెడ్డి నారాయణరెడ్డి, శాసనసభ్యుడు, కల్వకుర్తి

కాంగ్రెస్ చేసిందేమీ లేదు



అలంపూర్ నియోజకవర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు. కేసీఆర్ హయాంలో ఎనిమిది వందల కోట్లు వెచ్చించి నిర్మించిన తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకంతో ఈ ప్రాంతం సస్యశ్యామలమైంది. క్యాతూరు సమీపంలో ఎత్తిపోతల పథకం పైపులు పగిలిపోతే మర మ్మతు కూడా చేయించలేదు. వంద పడకల ఆసుపత్రికి కనీసం వైద్యులు, సిబ్బందిని కేటా యించలేక పోతోంది. ఏడాదిలోనే కాంగ్రెస్ పాలనపై వ్యతిరేక మొదలయ్యింది.

- కోడెదూడ విజయుడు, శాసనసభ్యుడు, అలంపూర్

అవినీతిపై అస్త్రంగానే...

» అంచలంచెల అభివృద్ధి లక్ష్యంగా పాలన అందిస్తున్నా

» 'ఆంధ్రజ్యోతి'తో జడ్చర్ల శాసనసభ్యుడు అనిరుధ్‌రెడ్డి



మహబూబ్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : అక్రమాలను ఎదిరించే క్రమంలో, అవినీతిపై అస్త్రంగా తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు జడ్చర్ల శాసన సభ్యుడు జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

రాజకీయాల్లోకి ఎలా వచ్చారు..? ఏదైనా ప్రభావం ఉన్నదా...?

మా సొంత గ్రామం రంగారెడ్డిగూడ.. 2007లో మా తాతాల కాలంలో దేవుడి పేరుపై 50 ఎకరాల భూమిని ఉంచాం. కానీ, టెనెంట్ యాక్టు కింద కొందరు అక్రమార్కులు ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. నేను రెవెన్యూ అధికారులను అడిగితే పట్టించుకోలేదు. మా తాతలు ఇచ్చిన భూమిని కాపాడుకోవడానికి కోర్టుకు వెళ్లాను. వాదోపవాదాల తర్వాత కేసు గెలిచి ఆ భూమిని దేవుడి పేరుపైనే కొనసాగేలా చేశాం. ఆ అక్రమాన్ని ఎదిరించే క్రమంలోనే రాజకీయాల్లోకి రావాలని భావించాను..

సంవత్సరం కాలంలో గమనించిన తేడాలేంటి...?

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక అంశాల ప్రాతిపదికన నిరసనలు తెలిపాం.. పాదయాత్ర కూడా చేశాను. ఇప్పుడు వేటి కోసం నేను పోరాడానో అవి అమల్లోకి తెచ్చి పనులు చేయిస్తున్నాను. బీఆర్ఎస్ హయాంలో జరిగిన మోసాలు ఇప్పుడిప్పుడే బయటపడుతున్నాయి. ప్రతీది మీడియా ద్వారానే వెల్లడిస్తున్నాను. కచ్చ లేఅవుట్లను ప్లాట్లు చేసి ఎప్పుడో అమ్మితే, ధరణి వచ్చిన తర్వాత పట్టాదారుకు రిజిస్ట్రేషన్ చేశారు. మళ్లీ వారి పేరు మీదకు మార్చాలంటే ఓనర్ రావాల్సిందే. ఇలాంటి మోసాలు చాలానే జరిగాయి.

విద్యార్థులకు షూస్ పంపిణీలో వినూత్న ఆలోచన ఏంటి...?

పాదయాత్ర సమయంలో కిలోమీటర్ల మేర పిల్లలు నడుస్తూ వెళ్లడం చూశాను. కొందరికి సరైన చెప్పులు కూడా లేవు. ప్రభుత్వం యూనిఫాం అందిస్తోంది. ప్రైవేటు స్కూల్‌కు వెళ్లే పిల్లలు షూస్ వేసుకొని వెళుతుంటే వీరు ఆత్మన్యూనతగా భావించొద్దు. అందుకే 28 వేల మందికి అందజేశాం. త్వరలో మహిళా గ్రూపుల సభ్యులకు బ్యాగుల పంపిణీ చేపడుతున్నాను.

రోడ్ల నిర్మాణంపై ప్రధానంగా ఎందుకు ఫోకస్ పెట్టారు...?

రవాణా సదుపాయం బాగుంటేనే వ్యాపారం, రాకపోకలు అన్నీ బాగుంటే అభివృద్ధి వేగంగా జరుగుతుంది. గత పదేళ్లలో జడ్చర్ల నియోజకవర్గానికి రూ. 93 కోట్లు రోడ్ల కోసం నిధులు వచ్చాయి. మరో రూ. 33 కోట్లు కాంట్రాక్టర్లు పనులు చేపట్టడానికి ముందుకు రాకపోవడంతో వెనక్కిపోయాయి. నేను వచ్చిన ఒక్క సంవత్సరంలోనే రూ. 153 కోట్ల ఆర్‌అండ్‌బీ నిధులు తీసుకువచ్చాను. పంచాయతీరాజ్ రోడ్ల కోసం రూ. 15 కోట్లు మంజూరయ్యాయి. బాలానగర్- గంగాపూర్ రోడ్డు, రంగారెడ్డిగూడ-రాజాపూర్, మిడ్జిల్- కొత్తూరు- కొత్తపేట రోడ్డు, నవాబ్‌పేట- దొండ్లపల్లి డబుల్ రోడ్డు పనులు జరుగుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బాలానగర్‌లో 5 సబ్‌స్టేషన్లు ఉంటే ఈ ఒక్క ఏడాదిలో మరో మూడు సబ్‌స్టేషన్లు తెచ్చాను. జడ్చర్లకు బైపాస్ తేవడం కలగా పెట్టుకున్నాను.

చెరువులు, చెక్‌డ్యాంల అభివృద్ధిపై విజన్ ఏంటి ?

ఉర్కొండ మండలంలో తుర్క చెరువును అభివృద్ధి చేయాలని సంకల్పంగా పెట్టుకున్నాను. జానారెడ్డి ఉన్నప్పటి నుంచి ఆ చెరువు అభివృద్ధికి శంకుస్థాపనలు చేయడం తప్పా ఇప్పటివరకు పనులు జరగలేదు. దీనికోసం రూ. 5.24 కోట్లు మంజూరు చేయించుకున్నాం. దీని బ్యూటిఫికేషన్‌తో పాటు మరమ్మతులు చేయడం ద్వారా 1000 ఎకరాలకు సాగునీరు, భూగర్భ జలాలు పెంచుకోవడానికి వీలుపడుతుంది. ఇప్పటికే దాదాపు రూ. 50 కోట్ల అంచనాలతో చెక్ డ్యాంల ప్రతిపాదనలు చేశాను. జడ్చర్ల నల్ల చెరువు మినీ ట్యాంక్ బండ్‌గా చేస్తాం.

విద్యా, వైద్యరంగాల పరిస్థితి ఎలా ఉన్నది ?

జడ్చర్ల పట్టణంలో 100 బెడ్స్ ఆసుపత్రి కోసం భవనం నిర్మించినా అది 30 బెడ్ల ఆసుపత్రిగానే ఉన్నది. పెంచిన సామర్థ్యం మేరకు డాక్టర్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. ఈ విషయంలో హెల్త్ సెక్రటరీ కర్ణన్‌తో మాట్లాడాను. రెగ్యులర్ వైద్యులను తీసుకోలేకపోతే కాంట్రాక్టు బేస్‌పై తీసుకోవాలని కోరాం. ప్రస్తుత స్థలంలోనే రూ. 10 కోట్ల వ్యయంతో క్రిటికల్ కేర్ సెంటర్ నిర్మించేందుకు నిధులు మంజూరయ్యాయి. ఇక విద్యా విషయంలో రూ. 70 కోట్లతో పాఠశాల భవనాలకు మరమ్మతులు చేయాల్సి ఉంది. ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరైంది. రాజాపూర్‌కు ఇంటర్ కాలేజీ వస్తోంది. మిడ్జిల్‌కు డిగ్రీ కాలేజీ ప్రతిపాదన పెట్టాం.

సాగునీటి రంగంలో పనుల తీరు ఎలా ఉంది..?

ఉదండాపూర్ రిజర్వాయర్ పనులు 70 శాతం పూర్తయ్యాయి. టన్నెల్, గ్రావిటీ కెనాల్స్ పనులు కూడా నడుస్తున్నాయి. నేను ఉదండాపూర్‌కు వెళ్లినప్పుడు నన్నెవరూ రూ. 25 లక్షల పరిహారం కావాలని అడగలేదు కానీ, నేను ఇప్పించేందుకు పోరాడతానని చెప్పాను. అప్పటికే అవార్డు అయిన నాలుగు తండాలకు రూ. 16 లక్షల చొప్పున పరిహారం అందింది. మొత్తం సర్వేలో 300 మంది బోగస్ లబ్ధిదారులకు పెట్టారు. ప్లాటు మాకు, పరిహారం మీకు అన్నట్లుగా గత ప్రభుత్వంలో నాయకులు ఒప్పందం చేసుకున్నారు. బోగస్ లబ్ధిదారులను తొలగిస్తాం. ఉదండాపూర్, వల్లూరుకు ఇంకా అవార్డు పాస్ కాలేదు. తొందరగా పీడీఎఫ్ జనరేట్ చేయడాలని ఆర్‌అండ్‌ఆర్ కమి షనర్‌ను కోరాను. ఆంధ్రా కాంట్రాక్టర్లకు ప్రతీసారి రివైజ్డ్ ఎస్టిమేషన్ పేరుతో ధరలు పెరిగితే అంచనాలు పెంచుతారు.. కానీ, నిర్వాసితుల విషయానికి వస్తే మాత్రం పాత డేట్ ప్రకారమే చేయడం ఎంతవరకు సమంజసం.

పిల్లర్ల మధ్య ఇరుక్కున్న తల

» అర గంట పాటు అల్లాడి పోయిన విద్యార్థిని » పిల్లర్లను పగులగొట్టి బయటకు తీసిన మేస్త్రీ

అచ్చంపేట, డిసెంబరు 6 : ఆడుకుంటుండగా ఓ విద్యార్థిని తల రెండు పిల్లర్ల మధ్య ఇరుక్కుపోయింది. చివరకు పిల్లర్లను పగుల గొట్టి బయటకు తీయాల్సి వచ్చింది. నాగర్ కర్నూల్ జిల్లా, అచ్చంపేట మండల పరిధిలోని పుల్జాల ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఈ సంఘటన జరిగింది. ప్రధానోపాధ్యాయుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గోరయ్య, లక్ష్మమ్మల కుమార్తె సరిత స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మూడవ తరగతి చదువుతోంది. శుక్రవారం ఉదయం 9.30 గంటల సమయంలో పాఠశాల ఆవరణలో ఆడుకుంటూ, వరండా కోసం పక్క పక్కనే ఏర్పాటు చేసిన పిల్లర్ల మధ్య సందులో తల పెట్టి బయటకు చూసింది. తర్వాత తల బయటకు తీసేందుకు యత్నించగా, రాలేదు. దీంతో బిగ్గరగా రోదిస్తున్న విద్యార్థినిని తోటి విద్యార్థులు గమనించి ఉపాధ్యాయులకు తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు వెంటనే ఓ మేస్త్రీని పిలిపించాడు. విద్యార్థినికి ఏమీ కాకుండా జాగ్రత్తగా పిల్లర్ల అంచులను పగులగొట్టించి విద్యార్థినిని బయటకు తీశారు. తల ఇరుక్కొని దాదాపు అరగంట పాటు అల్లాడి పోయిన బాలిక సురక్షితంగా బయట పడటంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

» వీసీ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జీఎన్ శ్రీనివాస్

పాలమూరు యూనివర్సిటీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : పాలమూరు యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ, పీజీ కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని వీసీ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్ అన్నారు. యూనివర్సిటీలోని ఫార్మసీ ఆడిటోరియంలో ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల ప్రిన్సిపాళ్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ తప్పనిసరిగా అల్మనక్ పాటించాలని, సకాలంలో సిలబస్ పూర్తి చేయాలని చెప్పారు. డిగ్రీ, పీజీ కళాశాలలో తగిన ఫ్యాకల్టీని నియమించుకోవాలని ఆదేశించారు. విద్యార్థినులకు ప్రత్యేక వాష్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని కళాశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రైవేట్ కళాశాలల్లో అధిక ఫీజులతో విద్యార్థులను వేధించొద్దని చెప్పారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ చెన్నప్ప, ఓఎస్‌డీ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రాజ్ కుమార్, జేడీ డాక్టర్ అంకం భాస్కర్, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

రేపు అథ్లెటిక్స్ ఎంపిక

పాలమూరు యూనివర్సిటీ పరిధిలోని అన్ని కళాశాలల్లో ఈనెల ఎనిమిదిన అథ్లెటిక్స్, యోగా మహిళలు, పురుషుల జట్ల ఎంపికకు పోటీలు నిర్వహించనున్నట్లు పీడీ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపి ఎంపికైన క్రీడాకారులు ఒడిస్సాలోని కేఐఎస్ఎస్, కేఐటీ యూనివర్సిటీల్లో నిర్వ హించనున్న సౌత్ జోన్ గేమ్స్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

మందు స్ప్రే చేస్తుండగా రైతుకు అస్వస్థత

» ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మృతి

చిన్నంబావి డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మినుపు చేనుకు పురుగుల మందు స్ప్రేచేస్తూ ఓ రైతు అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మృతి చెందాడు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని గూడెం గ్రామానికి చెందిన మార్కం శివ (34) శుక్రవారం పొలంలో మినుము చేనుకు పురుగుల మందు స్ప్రే చేస్తుండగా అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు గమనించి ఆస్పత్రికి తీసుకు వెళ్తుండగా మార్గంమధ్యలో మృతి చెందాడు.

108లో ప్రసవం : తల్లీబిడ్డ క్షేమం



పుట్టిన బిడ్డను కుటుంబ సభ్యులకు ఇస్తున్న ఈఎంటీ మల్లేష్

పదర, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మల్లాపూర్ చెంచుపెంటకు చెందిన చెంచు గిరిజన మహిళ 108 వాహనంలో ప్రసవించింది. చెంచు నిమ్మల బయమ్మ శుక్రవారం ఉదయం పురుటినొప్పులతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు 108కు ఫోన్ చేసినట్లు ఈఎంటీ మల్లేష్, పైలెట్ రమేశ్ తెలిపారు. సమాచారం అందగానే 108 వాహనంలో బయలుదేరి వెళ్లి, అక్కడే ప్రసవం అయ్యేలా చేశామని తెలిపారు. బయమ్మకు ఆడ బిడ్డ పుట్టినట్లు పేర్కొన్నారు. తల్లీబిడ్డలు ఆరోగ్యంగానే ఉన్నట్లు పేర్కొన్నారు. అనంతరం వారిని 108 వాహనంలో మన్ననూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు.

జాతీయ స్థాయి పోటీలకు ధరూరు విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులతో హెచ్ఎం ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యాయులు

ధరూరు, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లా ధరూరు ధరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రగ్బీ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు ప్రతాప్‌రెడ్డి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 30 నుంచి ఈనెల రెండవ తేదీ వరకు మహబూబ్‌నగర్ స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీల్లో విద్యార్థులు ఎం. తిరుమలేష్, ఉరుకుందమ్మ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి అర్హత సాధించారని చెప్పారు. బీహార్‌లోని పాట్నాలో త్వరలో జరుగనున్న పోటీల్లో వారు పాల్గొంటారని తెలిపారు.

హాకీ పోటీలకు మాంటిస్సోరి విద్యార్థి

అలంపూర్ చౌరస్తా (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండల కేంద్రంలోని మాంటిస్సోరి పాఠశాలకు చెందిన ఏడవ తరగతి విద్యార్థి ప్రణవ్‌తేజ జాతీయస్థాయి హాకీ క్రీడలకు ఎంపికయ్యాడు. గత నెల 29 నుంచి ఈనెల ఒకటి వరకు హుజూరాబాద్‌లో జరిగిన అండర్-14 హాకీ పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి అర్హత సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ కేఎస్‌వీ రవిప్రకాశ్ తెలిపారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు కొండాపూర్ విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ రాజారాం, వైస్ ప్రిన్సిపాల్ సాంబయ్యనాయక్, కోచ్ రాంమోహన్‌గౌడ్ తదితరులు

ధన్వాడ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం, కొండాపూర్‌లోని ఎస్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో ఏడు నుంచి తొమ్మిదవ తేదీ వరకు నిర్వహించనున్న పోటీల్లో విద్యార్థులు అరవింద్, అభిలాష్, వెంకటేశ్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జట్టు తరపున పాల్గొననున్నారు. వారిని ప్రిన్సిపాల్ రాజారాం, వైస్ ప్రిన్సిపాల్ సాంబయ్య నాయక్, కోచ్ రాంమోహన్‌గౌడ్, పీఈటీ అంజనేయలు అభినందించారు.

రేపు హ్యాండ్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక

గద్వాల అర్బన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : సబ్ జూనియర్స్ హ్యాండ్‌బాల్ జట్టు ఎంపిక పోటీలను ఈ నెల ఎనిమిదవ తేదీన నిర్వహించనున్నట్లు హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సోమనాద్రి ఫుట్‌బాల్ మినీ స్టేడియంలో ఉదయం 10 గంటలకు పోటీలు ప్రారంభం అవుతాయని తెలిపారు.

బైక్ అదుపు తప్పి ముగ్గురికి గాయాలు

హన్వాడ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): బైక్ అదుపు తప్పి ముగ్గురు గాయపడ్డారు. మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలంలో శుక్రవారం ఈ సంఘటన జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం గొండ్యాల్ చెందిన భరత్, శివ, కిట్టు ద్విచక్రవాహనంపై జిల్లా కేంద్రానికి బయలు దేరారు. అతివేగంతో వెళ్తున్న వాహనం హన్వాడ సమీపంలోని మలుపు వద్ద అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొన్నది. ప్రమాదంలో శివ, కిట్టుల తలలకు గాయాలు కాగా, భరత్ తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని క్షత గాత్రులను జిల్లా ఆసుపత్రికి తరలించారు. భరత్ పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

ఇంటర్వ్యూ..

కూలీలకు అత్యధిక పని దినాలు

- ఏపీవో చంద్రసిద్ధార్థ



తాడూరు, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పేద ప్రజలందరికీ అత్యధిక పని దినాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమని ఏపీవో చంద్రసిద్ధార్థ అన్నారు. ప్రభుత్వం చేపట్టే పనులు గ్రామాల్లోని ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండడంతో పాటు అన్ని గ్రామాల్లో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికనుగుణంగానే నర్సరీలలో మొక్కలను పెంచుతామని 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

మండలంలో ఎన్ని జాబ్‌కార్డులు ఉన్నాయి? ఎంతమంది కూలీలకు పని కల్పిస్తున్నారు?

మండలంలో 8,397 జాబ్‌కార్డులున్నప్పటికీ ప్రస్తుతం పనులకు వస్తున్న జాబ్ కార్డుల సంఖ్య 5109 జాబ్‌కార్డులు ఉన్నాయి. 3646 కుటుంబాలు పాల్గొన్నాయి

ఎన్ని పనులు గుర్తించారు? వాటికి ఎన్ని నిధులు ఖర్చు చేశారు?

మండలంలో 2024-25 సంవత్సరానికి సంబంధించి 8,252 పనులను గుర్తించి దాదాపు 95శాతం మేర పనులు పూర్తయ్యాయి. ఇందుకు రూ.4కోట్ల 85లక్షల అంచనాలకు గాను రూ.3కోట్ల 28లక్షలు కూలీలకు చెల్లించగా, రూ.కోటీ 32లక్షలు మెటీరియల్ రూపేణా ఖర్చు చేశాం.

నర్సరీలలో ప్రస్తుతం ఎలాంటి పనులు కొనసాగుతున్నాయి?

మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో ప్రతీ గ్రామానికి ఒక నర్సరీ చొప్పున ఏర్పాటు చేశారు. బ్యాగ్ ఫిల్లింగ్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. వచ్చే జూన్ నాటికి మొక్కలు నాటేందుకు సిద్ధం చేసుకునేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నాం.

వైద్య సేవలు వినియోగించుకోవాలి

- డాక్టర్ పావని



పదర, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మండల ప్రజలు వైద్య సేవలు వినియోగించుకోవాలని పదర పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పావని అన్నారు. ఆమె శుక్రవారం స్థానిక పీహెచ్‌సీలో బాధ్యతలు చేపట్టారు. అంతకు మునుపు అచ్చంపేట సివిల్ ఆసుపత్రిలో ఆమె విధులు నిర్వహించినట్లు వివరించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కల్వకుర్తి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జిల్లెల గ్రామంలో గుమ్మకొండ చిన్నరాములు ఆకస్మికంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య, మాజీ ఉప సర్పంచ్ పాండుగౌడ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతుడి భార్య రాములమ్మకు రూ.17వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రాజు, ఆంజనేయులు, ముత్యాల రమేష్, ముత్యాల నరేష్, వినయ్, ఎత్తయ్య ఉన్నారు. అదేవిధంగా బాధిత కుటుంబాన్ని మాజీ సర్పంచ్ జిల్లెల రాములు పరామర్శించి మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు రవిగౌడ్, శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీహరి, శ్రీశైలం, బాలజంగయ్య, బీరయ్య ఉన్నారు.

రాయితీ స్ప్రింక్లర్లకు దరఖాస్తు చేసుకోండి

కల్వకుర్తి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం 75శాతం సబ్సిడీపై స్ప్రింక్లర్లు అందిస్తుందని కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమామనీలా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పసుల రమాకాంత్‌రెడ్డిలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కల్వకుర్తి, వెల్దండ, చారకొండ మండలాల్లోని రైతులు రూ.7500 బ్యాంకులో డీడీ తీసి మీ సేవ సెంటర్‌లో దరఖాస్తు చేసుకుని సంబంధిత ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించాలని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

9న అప్రెంటిస్‌షిప్ మేళా

కల్వకుర్తిటౌన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 9వ తేదీన కల్వకుర్తి ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రాంగణంలో నిర్వహించే అప్రెంటిస్‌షిప్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఐటీఐ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ లక్ష్మణస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ధ్రువపత్రాలతో అప్రెంటిస్ వెబ్‌సైట్‌కు వెళ్లి ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోవాలని,ఈ అప్రెంటిస్‌షిప్ మేళాను విద్యార్థులు సద్వినియోగం చేసుకో వాలని ఆయన సూచించారు.

దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ

కొల్లాపూర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన కొల్లాపూర్ చిన్నారి దివ్యాంగు లకు గాదెల రత్న ప్రభాకర్ రెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం ట్రస్టు అధ్యక్షురాలు గాదెల సుధారాణి ట్రై సైకిళ్లు అందజేశారు. రత్న ప్రభాకర్‌రెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని మహబూబ్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 12 మంది దివ్యాంగ చిన్నారు లకు ట్రస్టు నుంచి ట్రై సైకిళ్లు అందజేసినట్లు సుధారాణి తెలిపారు. రత్న ప్రభాకర్‌రెడ్డి స్మారకార్థం పేదలకు సాయం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం పట్టణంలోని జంగాల కాలనీకి చెందిన విద్యార్థిని ఉన్నత చదువులకై కావాల్సిన ఖర్చులను ట్రస్టు భరిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో ఇమాన్యుయేల్, నాయకులు జగన్మోహన్‌రెడ్డి, గాదెల రత్న ప్రభాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులు కలమంద శ్రీను, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

- కలెక్టర్ బదావత్ సంతోష్
- జిల్లా వ్యాప్తంగా అంబేడ్కర్ వర్ధంతి



అంబేడ్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ సంతోష్ తదితరులు

నాగర్‌కర్నూల్/ టౌన్/ కందనూలు/ కల్వకుర్తి/ బిజినేపల్లి/ కొల్లాపూర్/ తాడూరు/ అచ్చంపేట/ ఉప్పునుంతల/పదర/ ఊర్కొండ/ వెల్దండ/ చారగొండ/ పెద్దకొత్తపల్లి/ పెంట్లవెల్లి/ తిమ్మాజిపేట/ తెలకపల్లి/ లింగాల/ బల్మూరు/ కోడేరు/ అమ్రాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆశయాలకనుగుణంగా ముందుకు సాగాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి కలెక్టర్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో ఏ దేశానికి లేని మహోన్నత మైన రాజ్యాంగాన్ని భారతదేశానికి అంబేడ్కర్ అందించారన్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాంలాల్, జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి డాక్టర్ జీవీ.రమేష్, డీపీవో రామ్మోహన్‌రావు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్ చిన్న కిష్టయ్య, కలెక్టరేట్ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● జిల్లా కేంద్రంలో పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ నాగం శశీధర్ రెడ్డి పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. శ్రీరామ సేన వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో అధ్యక్షుడు తీగల భాస్కర్ అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జిల్లా అధ్యక్షుడు సాయిబాబు ఆధ్వర్యంలో విద్యార్థులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించి, అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

● జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కాళ్ల నిరంజన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

● కల్వకుర్తిలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరశురాములు, మునిసిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో వేర్వేరుగా డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. పలు పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరుపుకున్నారు.

● బిజినేపల్లిలో ఎంపీటీసీల సంఘం జిల్లా మాజీ కన్వీనర్ మంగి విజయ్, వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. పాలెంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.

● కొల్లాపూర్‌లో ఆర్డీవో భన్సీలాల్, మునిసిపల్ వైస్ చైర్మన్ మహెముదా బేగం, మునిసిపల్ కౌన్సిలర్లు మేకల శిరీష కిరణ్ యాదవ్, ఎండీ నయూం, జర్నలిస్టులు, ఉద్యోగ సంఘం నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి నాయకులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. పట్టణంలోని పీజీ సెంటర్‌లో బీఆర్ఎస్వీ నాయకులు మహేష్, నితీష్ కుమార్, శివ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు.

● తాడూరులో తహసీల్దార్ కిరణ్మయి, ఎంపీడీవో బ్రహ్మాచారి, మాల మహానాడు నాయకుడు చింత సత్తి, బీఆర్ఎస్ నాయకుడు జలీల్ అంబేడ్కరుకు ఘన నివాళి అర్పించారు.

● అచ్చంపేటలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళ్ళు అర్పించారు.

● ఉప్పునుంతల అంబేడ్కర్ చౌరస్తాలో అంబేడ్కర్ కమిటీ సభ్యులు పాత్కుల కుర్మయ్య, లక్ష్మయ్య, నాయకులు అనంతరెడ్డి, గోపాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, రామచంద్రయ్య, శ్రీనివాసురెడ్డి, బాల్‌రెడ్డి,జైపాల్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.

● పదరలో బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోలి శ్రీను, అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు పోగుల బాల్‌లింగం, వంకేశ్వరంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హరికృష్ణ ఆధ్వర్యంలో అంబేడ్కర్‌కు ఘన నివాళి అర్పించారు.

● ఊర్కొండలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జంగయ్య మాదిగ ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు.

● చారకొండలోని అంబేడ్కర్ చౌరస్తాలో ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

● పెద్దకొత్తపల్లిలో బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నిడుగొండ కృష్ణయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడ్డం మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

● పెంట్లవెల్లిలో కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ అని అన్నారు. కొత్తబస్టాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి మాల మహానాడు నాయకుడు ఎర్ర శ్రీను ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

● తిమ్మాజిపేటలోని అంబేడ్కర్ విగ్రహానికి తహసీల్దార్ రామకృష్ణయ్య, ఎంపీడీవో లక్ష్మీదేవి అంబేడ్కర్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ బహదూర్ ఆధ్వర్యంలోనూ నివాళి అర్పించారు.

● తెలకపల్లిలో అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రవి ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. లింగాల, బల్మూరు, కోడేరు, అమ్రాబాద్ మండలాల్లో ఘన నివాళి అర్పించారు.

పునరావాసానికి దరఖాస్తుల స్వీకరణ



వటువర్లపల్లిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న అటవీశాఖ అధికారులు

దోమలపెంట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : నల్లమలలోని పలు గ్రామాల ప్రజల నుంచి పునరావాసం కోసం దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఇటీవల నల్లమల పర్యటనకు వచ్చిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో తరలింపు ప్రక్రియను త్వరగా చేపట్టాలని వటువర్లపల్లి, సార్లపల్లి, కుడిచింతల బావి గ్రామాల ప్రజలు కోరగా మంత్రి సీతక్క, స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ స్పందించి స్వచ్ఛందంగా పునరావాసం కోరుకునేవారి జాబితాను తయారు చేయాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. దీంతో శుక్రవారం వటువర్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అటవీ శాఖ, హైటికాస్ ఎన్‌జీవో సంస్థ ఆధ్వర్యంలో దరఖాస్తుల స్వీకరణ చేపట్టా రు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ (ఎఫ్ఎస్‌వో) ధర్మనాయక్ మాట్లాడుతూ పునరావాసం పొందేందుకు స్వచ్ఛందంగా దరఖాస్తులు చేసుకొనేవారిని మైదాన ప్రాంతం పెద్దకొత్తపల్లి మండలం బాచారంలో ఐదెకరాల వ్యవసాయ భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, మౌలిక వసతులు కల్పిస్తారని తెలిపారు. ఇందులో తనకు కావాలిసిన ప్యాకేజీ ఎంచుకొనే ఇష్టం దరఖాస్తుదారుడిదేనని అన్నారు.

● అంతకుముందు అడవుల సంరక్షణపై డీఆర్‌వో రాఘవేందర్ ఆధ్వర్యంలో వట్టువర్లపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజలకు అవగాహన కల్పించారు. రాబోయే వేసవిలో అడవులకు నిప్పుపెట్టడం వల్ల పశువులకు, అటవి జంతువులకు మేత దొరకకుండా పోతుందని తెలిపారు. మంటలకు అనేక పక్షులు, జంతువులు మరణిస్తున్నాయని, ప్రకృతిసిద్ధంగా మొలిచే కోట్లాది మొక్కలు కాలిపోతాయని గ్రామస్థులకు సూచించారు. వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌జీవో బాపిరెడ్డి పునరావాస కమిటీ సభ్యులు, రామాంజనేలు, తాజొద్దీన్, ఎఫ్‌బీవోలు షఫీ, శరత్, తేజశ్రీ, సుమత, గ్రామస్థులు పాల్గొన్నారు.

బలమైన కార్మికోద్యమాలు నిర్మిస్తాం

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు



మహాసభల వాల్‌పోస్టర్లు విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

అచ్చంపేట, డిసెంబరు 6 : రైతాంగ కూలీలు కార్మికుల పక్షాన రాబోయే రోజులలో బలమైన ఉద్యమాలకు పునాదులు వేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. శుక్రవారం పట్టణంలో సీపీఎం జిల్లా మూడోవ మహాసభల వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ సభలకు జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు, కార్మికులు, కర్షకులు, మేధావులు తరలి రావాలని కోరారు. నాయకులు దేశ్యానాయక్, శంకర్‌నాయక్, శివకు మార్, రాములు, నాగరాజు, సయ్యద్ ఉన్నారు.

● పెంట్లవెల్లి : ఈనెల 14, 15 తేదీల్లో అచ్చంపేటలో జరగనున్న సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు ఈశ్వర్ అన్నారు. జటప్రో లు గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మహాసభలకు ముఖ్య అతిథులుగా సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, సీపీ ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జాన్‌వెస్లి హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు హనుమంతు, శ్రీనివాసులు, ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పశుపోషణలో మెలకువలు పాటించాలి

- పాడి పరిశ్రమ శాఖ జిల్లా డైరెక్టర్ ధన్‌రాజ్



రైతులకు మినరల్ మిక్షర్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న ధన్‌రాజ్

వంగూరు, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయ రంగా నికి మూలమైన పశువులు పాడి పరిశ్రమ అభివృద్ధికి ఎంతో ముఖ్య మైనవని, పాడి రైతులు పశుపోష ణలో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియో గించుకోవాలని పాడి పరిశ్రమ శాఖ జిల్లా డైరెక్టర్ ధన్‌రాజ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పోల్కంపల్లి గ్రామంలో జరిగిన మెగా వైద్యశిబిరంలో హైదరాబాద్‌లోని పీవీ నరసింహారావు పశువైద్య యూనివర్సిటీ నుంచి వివిధ విభాగాల ప్రొఫెసర్లు, పశువైద్య విద్యార్థులు పాల్గొన్నారు. అనారోగ్య సమస్యలు, సకాలంలో ఎదకు రాకపోవడం పశువులలో చూడీ నిలవకపోవడం చూడీ పరీక్షలు, గర్భాశయ ఇన్‌ఫెక్షన్లు, ఇతర గర్భాకోశ సమస్యలకు పరీక్షలు చేసి వైద్యం అందించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్ రెడ్డి, బీఎంసీయూ అధ్యక్షుడు బాలకృష్ణ, కృష్ణ, సైదులు పాల్గొన్నారు.

● వెల్దండ : గ్రామాలలో నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువైద్యాధికారి జీవీ రమేష్ కోరారు. జాతీయ సేవా పథకంలో భాగంగా పశుసంవర్ధకశాఖ, రాజేందర్‌నగర్ పశువైద్య విశ్వవిద్యాలయం, విజయ డెయిరీ సంయుక్తంగా శుక్రవారం వెల్దండ, రాచూరు గ్రామాలలో పశువైద్య శిబిరాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ వెంకటరమణ, పాలసేకరణ కేంద్రం చైర్మన్ ఎండీ యాఖూబ్, పశువైద్యాధికారులు కేసీఎస్ రెడ్డి, విజయ డెయిరీ డీడీ ధన్‌రాజ్, శ్యాంసుందర్, సురేఖ, లక్ష్మి, రాజేష్, నాగరాజు, శివ, సంతోష్ ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- మునిసిపల్ కమిషనర్ మహ్మద్ షేక్



బీసీ బాలికల హాస్టల్‌లో అన్నం పరిశీలిస్తున్న మునిసిపల్ కమిషనర్ మహ్మద్ షేక్

కల్వకుర్తిటౌన్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మునిసిపల్ కమిషర్ మహ్మద్‌షేక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీసీ బాలికల హాస్టల్‌ను సందర్శించి హాస్టల్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులతో మాట్లాడారు. వంటలో వాడే ముడి సరుకులు నాణ్యతగా ఉండాలని, వంటచేసే ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో విద్యార్థినులకు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివ, పురసిబ్బంది, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ

వెల్దండ, డిసెంబరు 6 : మండల పరిధిలోని ఎర్రవల్లి, ఎర్రవల్లి తండా, ఎంజీకాలనీ, సిలోనిబావితండా, లింగారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలను శుక్రవారం ఎంఈవో చంద్రుడు తనిఖీ చేశారు. ఎర్రవల్లితండాకు చెందిన ప్రధానోపాధ్యాయుడు మనోహర్‌రెడ్డి అనుమతిలేకుండా గైర్హాజరు కావడంతో ఎంఈవో అతనికి షోకాజ్ నోటీసు జారీచేసి ఒకరోజు వేతనం నిలిపివేయాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు సూచించారు. సీఆర్‌పీ వెంటయ్య ఉన్నారు.

బాధిత ఉపాధ్యాయుల నిరసన

వెల్దండ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : తమకు న్యాయం చేయాలని కోరుతూ 317 జీవో బాధిత ఉపాధ్యాయులు శుక్రవారం మండల పరిధిలోని పెద్దాపూర్ ఉన్నతపాఠశాలలో నల్లబ్యాడ్జీలతో భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ నెల 8న చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టినట్లు టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శైలం తెలిపారు. నాయకులు కొండల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు ఉన్నారు.

అమ్రాబాద్ ఎంపీడీవోగా జగదీశ్వర్

అమ్రాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : అమ్రాబాద్ ఎంపీడీవోగా పి. జగదీశ్వర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బల్మూర్ ఎంపీడీవో ఆఫీసులో సూపరింటెండ్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన డిప్యూటేషన్‌పై అమ్రాబాద్ ఎంపీడీవోగా వచ్చారు. గతంలో ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన వెంకటయ్య పదర మండల పంచాయతీ అధికారిగా బాధ్యతలు తీసుకున్నారు.

'వర్గీకరణే లక్ష్యంగా ఉద్యమిస్తాం'

వెల్దండ, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి) : ఏబీసీడీ వర్గీకరణే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమిస్తుందని సంఘం నాయకులు పోలేరాజు, మబ్బుసాయిలు, రామస్వామి అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ ఏబీసీడీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు.

గ్రామీణ క్రీడాకారుల ప్రోత్సాహకానికి సీఎం కప్

- జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దేవ సహాయం

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేలా సీఎం కప్ పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తోందని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవసహాయం అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వ్యాయామ ఉపాధ్యా యులతో సమావేశం నిర్వహించి ఆయన మా ట్లాడారు. ప్రజాపాలన విజయోత్సవంలో భా గంగా ఈ నెల 7, 8 తేదీల్లో గ్రామ స్థాయిలో, 10 నుంచి 12 వరకు మండల స్థాయి, 16 నుంచి 21 వరకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు సీఎం కప్ ఆన్‌లైన్ పోర్టల్‌లో పేర్లను నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని పీఈటీలకు సూచించారు. క్రీడా మైదానాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి వి.సీతారాంనాయక్, డీఈవో రమేష్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్‌రావు, మునిసిపల్ కమిషనర్ నరేష్ కుమార్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పాండు, కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదయ్యగౌడ్, అమరేందర్, కృష్ణ పాల్గొన్నారు.

ఆదిరాలలో వరి కొనుగోలు కేంద్రం తనిఖీ

- వివరాలు తెలుసుకున్న అదనపు కలెక్టర్ సీతారామారావు



పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సీతారామారావు

పెద్దకొత్తపల్లి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని ఆదిరాల గ్రామంలో పెద్ద కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సీతారామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో ధాన్యం తూకం చేస్తున్న పని తీరును ఆయన సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశారని సింగిల్ విండో సీఈవో సిరాజ్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెద్దకొత్తపల్లిలోని కేజీబీవీ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థినులకు అందుతున్న ఆహారం నాణ్యత, సరుకుల స్టాక్‌ను పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించే భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు ఉంటాయని సిబ్బందికి ఆయన సూచించారు. ఆయన వెంట డీసీఎస్‌వో శ్రీనివాస్, తహసీల్దార్ జేకే మోహన్, డిప్యూటీ తహసీల్దార్లు వి.రమేష్, హేమ్లానాయక్, రాఘవేందర్‌రెడ్డి, ఆర్ఐ శివకృష్ణ తదితరులు ఉన్నారు.

లోక్ అదాలత్‌పై సన్నాహక సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయాధికారి జ్యోత్స్న గుంటి

కొల్లాపూర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ఈనెల 14వ తేదీన కొల్లాపూర్ కోర్టులో నిర్వహించనున్న లోక్ అదాలత్‌పై కొల్లాపూర్ బార్ అసోసియేషన్, పోలీసు అధికారులతో శుక్రవారం స్థానిక జూనియర్ సివిల్ న్యాయాధికారి జ్యోత్స్న గుంటి సన్నా హక సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఈ నెలలో 14వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌కు అందరూ సహకరించి ఎక్కువ కేసులు పరిష్క రించాలని అన్నారు. అదేవిధంగా మార్నింగ్ కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్క రించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ సదస్సుకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కర్నె శ్రీహరి, బూజల భాస్కర్‌రెడ్డి, ఉపేందర్, నాగరాజు, లోక్ అదాలత్ సభ్యులు కురుమూర్తి, మోహన్‌లాల్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ నిరంజన్, రామలక్ష్మమ్మ, పానుగంటి బాలస్వామి, న్యాయవాది, నాగరాజు కొల్లాపూర్ ఎస్ఐ హృషికేష్, పెద్దకొత్తపల్లి ఎస్ఐ సతీష్, కోడేర్ ఎస్ఐ గోకారి, కోర్టు కానిస్టేబుళ్లు, లోక్ అదాలత్ ఇన్‌చార్జీ హరికృష్ణ,సిబ్బంది హాజరయ్యారు.

పాలెం వెంకన్న స్వామికి కిలోన్నర వెండి సమర్పణ



అర్చకుడికి వెండి ఆభరణాలు అందజేస్తున్న దాతలు

బిజినేపల్లి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పాలెం గ్రామంలోని అలువేలు మంగ సమేత వేంకటేశ్వరస్వామికి హైదరాబాద్‌లోని పటాన్ చెరుకు చెందిన దాతలు నల్లేటి యుగేందర్, సఖిత, నల్లేటి నాగరాజు, సుగుణ, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం కిలోన్నర వెండి అభరణాలను సమర్పించారు. దాతలు అందజేసిన వెండి ఆభరణాల ముడుపులను తీసుకొని ప్రత్యేక పూజలు చేసి స్వామి ఆరాధనకు ఇతర సేవలు, కైంకర్యాలకు వినియోగించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజచార్యులు, జయంత్‌చార్యులు తెలిపారు. వాటి విలువ రూ. లక్షన్నర వరకు ఉంటుందని అర్చకులు తెలిపారు. అనంతరం వారికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అర్చకులు చక్రపాణి, ఆలయ సిబ్బంది బాబయ్య, పురుషోత్తం ఉన్నారు.

పని చేసే వారికి పార్టీలో అవకాశాలు



ఊర్కొండలో యువజన కాంగ్రెస్ నాయకులను సన్మానిస్తున్న ద్యాప నిఖిల్‌రెడ్డి

ఊర్కొండ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీలో పని చేసేవారికి సమాన అవకాశాలు వస్తుంటాయని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్‌రెడ్డి అన్నారు. శుక్రవా రం స్థానిక పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుంజా నారాయణ, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మాసుంలను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమీ, నాయకులు మనోహర్‌రెడ్డి, ఆరి ఫ్, వహీద్, భాస్కర్, రవి, రాజు, రఫీక్, దయా కర్, మధురెడ్డి, అఖిల్ ఉన్నారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షులకు సన్మానం

పెద్దకొత్తపల్లి : యూత్ కాంగ్రెస్ తాలుకా, వివిధ మండలాల నుంచి ఎన్నికైన పలువురు అధ్యక్షులను శుక్రవారం హైదరాబాద్ గచ్చిబౌలిలో తన నివాసంలో పెద్దకొత్తపల్లి మాజీ సర్పంచు సూర్యప్రతాప్‌గౌడ్ అభినందిస్తూ శాలువాతో సన్మానించారు. యూత్ కాంగ్రెస్ కొల్లాపూర్ తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు సూరగౌని రమేష్‌గౌడ్, రసూల్, కొల్లాపూర్ మండల అధ్యక్షుడిగా బింగి మహేష్‌యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉదయ్ కుమార్‌యాదవ్, పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షుడిగా నాగబాబును ఆయన సన్మానించారు. కార్యక్రమంలో కొల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇక్బాల్, చౌటబేట్ల గ్రామవాసి, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



ముందస్తు అరెస్టు చేసిన నాయకులతో పోలీసులు

కందనూలు, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద నిరసన తెలిపేందుకు వెళ్తున్న 9మంది బీఆర్ ఎస్ నాయకులను అరెస్టు చేసి వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేసినట్లు ఎస్ఐ గోవర్ధన్ శుక్రవారం తెలిపారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రి హరీశ్‌రావు, కౌశిక్‌రెడ్డిల అరెస్టుకు నిరసనగా హైదరాబాద్‌లో నిరసన కార్యక్రమానికి వెళ్తుండగా వీరిని ముందస్తుగా అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. వీరిలో మునిసిపల్ వైస్ చైర్మన్ బాబురావు, బీఆర్ఎస్ నాయకులు నరేందర్, ముఖేష్, గంగాధర్, అర్థం రవి, తిర్మల్ యాదవ్, శివ, మహేష్ ఉన్నారు.